తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025
పేజీలు : 05



Follow :



## మంత్రి కొండా సురేఖను కలిసిన శైలజా రామయ్యర్

**హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** తెలంగాణ స్టేట్ ఎండోమెంటు విభాగ కమిషనర్ (అడిషనల్ ఛార్జ్)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్, ఎండోమెంటు డిపార్టుమెంట్ ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సచివాలయంలోని మంత్రి సురేఖ ఛాంబర్‌లో ఈ సందర్భంగా కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శైలజా రామాయ్యర్, మంత్రి సురేఖకి మొక్కను అందజేశారు. అనంతరం శైలజా రామయ్యర్‌కు మంత్రి సురేఖ విషెస్ తెలిపారు.

## పట్టణంవైపే పంతుళ్లు.. ఖాళీ అవుతున్న పల్లెలు

మెయిన్‌లో..

# కాటికి పోయేదాకా రాకపోయే బిల్లు

- చికిత్స చేసుకునే స్థోమత లేక మృతిచెందిన మాజీ సర్పంచ్
- కడసారిగా వీడ్కోలు పలికిన మల్లికార్జునగిరి గ్రామస్తులు
- అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్





**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** రెండు పర్యాయాలు సర్పంచి గా. మరో సారి ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలందించాడు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాడు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేత. చివరికి ఆర్థిక స్తోమతకు నోచుకోక అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని మల్లికార్జునగిరి గ్రామంలో జరిగింది. రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మల్లికార్జునగిరి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ఆర్థిక స్థోమత లేక అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందుతూ గురువారం నాడు మృతి చెందారు. బిల్ కల్. మల్లికార్జునగిరి. గ్రామ పంచాయతీలకు రెండుసార్లు సర్పంచిగా ఎన్నికై ఒక ఒకసారి ఉప సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలందిస్తూ అనేక సామాజిక కార్యక్రమాల తోపాటు గ్రామపంచాయతీల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. గత ప్రభుత్వ హాయంలో ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద దాదాపు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. అన్ని అభివృద్ధి పనులకు పాలనపరమైన అనుమతులు పొంది అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపులు జరగలేదు. సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత ఎకరం పొలం అమ్మి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. చేసిన పనికి సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలై చివరికి అనారోగ్యానికి గురి అయిన మెరుగైన వైద్యం చేసుకోవడానికి ఆర్థిక స్తోమత ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాదాపు 10 లక్షల రూపాయల వరకు ప్రభుత్వపరంగా బిల్లులు రావాల్సి ఉంది. కాగా గత ప్రభుత్వ హాయంలో సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు అందలేదు. కాగా మాజీ సర్పంచ్ లక్ష్మయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలియగానే వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మల్లికార్జున గిరి కి వెళ్లి మాజీ సర్పంచి లక్ష్మయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. కడసారిగా దివంగత నేత లక్ష్మయ్యకు గ్రామస్తులు కడసారి వీడ్కోలు పలికారు

# కష్టాల్లో ఉన్నోళ్లకు సహాయం చేయడమే మానవత్వం

### ఎస్ఎం హుస్సైనీ (ముజీబ్)



**హైదరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. ఎం. హుస్సైనీ (ముజీబ్) ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు ప్రతి వారంలాగే గురువారం ఆహారాన్ని పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులైన ఆసదుద్దీన్, అన్వరున్నీసా స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా ఆయన నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడమే మానవత్వమని, ఈ సేవ ద్వారా తాను ఆశీర్వదించబడినట్లు భావిస్తున్నానని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమన్నారు. రోగులు, వారి బంధువులకు భోజనం అందించే ఈ కార్యక్రమం ద్వారా వారికి కొంత ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, జాయింట్ కార్యదర్శి ఖలీద్ అహ్మద్, యూనియన్ కార్యవర్గ సభ్యులు, ముఖీమ్ ఖురేషి, వైదిక్ శస్త్ర, శ్రీధర్, క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్, నాలుగవ తరగతి ఉద్యోగుల నగర శాఖ కార్యదర్శి అతీక్ పాషా, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, ఈ.ఎన్.టీ రాజు, ముస్తఫా, వహీద్, హబీబ్ చావుష్, సోఫియాన్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్11(జనం సాక్షి) :** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం గండిపేట మండలం విద్యాధికారి సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానంలో నిలుస్తున్నారని, దీనికి విద్యార్థుల ప్రాథమిక దశలో గురువులు నేర్పిన విద్యాబుద్ధులేనని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెఎంసి కమిషనర్ శరత్ చంద్ర, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి , అధ్యక్షుడు పి. కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ బి.సాగర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**యాచారం, సెప్టెంబర్ 11(జనం సాక్షి) :** యాచారం మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఇతరులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలతో ప్రజల్లో ప్రజాదరణ పొందుతుందని ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి తెలంగాణ నుంచే దశా దిశా చేయనున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేలా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు విస్తృతంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గజ్జ రామకృష్ణ యాదవ్, దెంది రామ్ రెడ్డి, ముచ్చర్ల సంపత్ కుమార్, వరికుప్పల సుధాకర్, పొలముని రామకృష్ణ, అరవింద్ నాయక్, దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి, మస్కు ఈశ్వర్, వెంకట్ రెడ్డి, గులాం అక్బర్ వరికుప్పల తిరుమలేష్, జయప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొంగ్లూరు సర్వే నెంబర్ 11లో రైతులకు న్యాయం చేస్తాం

మెయిన్‌లో..

## బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ఉప్పల్‌లోని గణేష్‌నగర్‌లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని అపురూప హైట్స్ సమీపంలోని ఎడిఫై స్కూల్ ప్రాంగణంలో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను ఏర్పాటు చేశారు.

## దస్తావేజు లేఖరుల నిరసన

**మల్కాజిగిరి,సెప్టెంబర్11(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమికృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని అందులో ఘట్కేసర్, కాప్రా, ఉప్పల్, నారపల్లి మరియు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సమీకృత కార్యాలయం బోడుప్పల్-ఉప్పల్ లో మార్చాలని ప్రభుత్వం యోచిస్తుంది, మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎనిమిది సంవత్సరాలనుంచి ప్రభుత్వ భూమిలో సొంత భవనంలో కొనసాగుతున్నందున రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సమీకృత కార్యాలయంలోకి మార్చవద్దని, యధా ప్రకారమే రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మల్కాజిగిరిలో కొనసాగించాలని దస్తావేజు లేఖరులు, న్యాయవాదులు దుకాణాలను స్వచ్ఛందంగ శుక్రవారం మూసివేసి నిరసన తెలియజేస్తున్నామని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంగం అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి చేకొండ నరేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**- కాంగ్రెస్ యువ నాయకులు హరీశ్వర్ రెడ్డి**



**కేశంపేట, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని కాంగ్రెస్ యువ నాయకులు అయిలాపురం హరీశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కిసాన్ ఆగ్రోస్ ఏజెన్సీస్ కేశంపేట నిర్వాహకులను కోరినట్టు హరీశ్వర్ రెడ్డి తెలిపారు. ఆగ్రోస్ నిర్వాహకులు 12 వేల రూపాయల విలువ గల సోలార్ సిసి కెమెరాని అందజేశారని అన్నారు. సీసీ కెమెరాను హరీశ్వర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, సప్పర్ జంగయ్య , గ్యార సురేష్, సుధాకర్, బర్కం లలిత , సప్పరి సత్యం, చింటు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పనులకై ఎమ్మెల్యే రూ.2.5 కోట్ల నిధులు విడుదల

**రాజేంద్రనగర్, సెప్టెంబర్11(జనంసాక్షి):** బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో జరుగవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ని కలిసిన కాంగ్రెస్ నేతలు. కార్పొరేషన్ పరిధిలోని రాధానగర్ ,పద్మశ్రీ హిల్స్ కాలనీ ,పిఎన్టి బి బ్లాక్, డాక్టర్ కాలనీ లో అత్యవసర పనులకు గాను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కృష్ణ రెడ్డి , గోకరి సురేష్ గౌడ్, క్యాతం పాపయ్య యాదవ్ లు కలిసి ఎమ్మెల్యే కు డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే అంగీకారం తెలుపుతూ రూ. 2.5 కోట్ల నిధులను కేటాయించారు. అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే నిధులను కేటాయించడంతో నేతలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.



# అన్నపూర్ణ సొసైటీని డిజిటల్ సర్వే చేయించాలి

- 8 ఎకరాలు ఉండాల్సిన సొసైటీ 10 ఎకరాలు ఎలా అయింది
- కార్పొరేటర్ సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి, సెప్టెంబర్11 (జనంసాక్షి):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై డిజిటల్ సర్వే నిర్వహించి నిజానిజాలు వెలుగులోకి తేవాలని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ డిమాండ్ చేశారు. సొసైటీ భూమి వివాదాలపై ఆమె తమ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.అన్నపూర్ణ సొసైటీ లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండాల్సిన సొసైటీ 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని ప్రశ్నించారు.కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా ప్రజల ముందుంచాలని సవాలు విసిరారు.అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు. అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్, ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయట పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్ డిమాండ్ చేశారు. వెస్లీ సొసైటీ ప్రిన్సిపల్ ప్రజల కుమారి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ప్రస్తుతం అది న్యాయస్థానంలో కొనసాగుతుందని అలాంటప్పుడు అక్కడ రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. రోడ్డు వేయదల్చుకుంటే వజ్రకుమారిని కూర్చోబెట్టి నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్. నాయకులు, విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షులు బొడిద రాజేష్, ఉన్నారు.

## దేవర యంజాల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్ లో మండల పరిషత్ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .సెప్టెంబర్ 5న పాఠశాలలకు సెలవు నేపథ్యంలో గురువారం రోజు కార్యక్రమం నిర్వహించి డా. రాధాకృష్ణన్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను సన్మానించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ దేవర యాంజాల్ మాజీ ఉప సర్పంచ్ నాలుక లక్ష్మి నారాయణ ,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,దేవరయాంజాల్ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డిలతో కలిసి మండల పరిషత్ పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయురాలు కల్యాణితో పాటు ఉపాధ్యాయులు రవీందర్ చారీ ,లలిత,శివలక్ష్మి, రాఖీ,మమతను శాలువా లతో సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యాసేవ అనేది సమాజ నిర్మా ణానికి మూలస్తంభం భవిష్యత్ తరాల తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది అని ప్రశంసించారు.

ఉపాధ్యాయులకు ప్రతి సంవత్సరం ఈ విధంగా గౌరవం అందిస్తున్న నాలుక లక్ష్మి నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఓయూలో నిరసన అరెస్ట్



**ఓయూ సెప్టెంబర్11 (జనంసాక్షి):** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయా లని బిఆర్ఎస్ వి శాంతియుత నిరసనలో భాగంగా ఉస్మానియా యూనివ ర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద నిరు ద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియ జేస్తుంటే అరెస్ట్ చేసి అంబర్పేట్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సంద ర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్ మాట్లాడతూ. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి.అని అన్నారు అలాగే జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి.అని తెలిపారు.గ్రూప్ -1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలి.అని ముఖ్యం గా గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి టి జి పి ఎస్సి సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. లేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదు గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్ వి పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తు న్నాం.అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు చటారి దశరథ్, జంగయ్య,నాగారం ప్రశాంత్, బొల్లు నాగరాజ్, నాగేం దర్‌రావు, రాముతదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పర్సాపూర్ రైతువేదికలో యూరియా పంపిణిపై ఏడిఎ శంకర్ రాథోడ్ పరిశీలన



**కొడంగల్ ,సెప్టెంబర్ 11(జనంసాక్షి):** రైతులకు సమయానికి ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కొడంగల్ వ్యవసాయ సహాయక సంచాలకులు శంకర్ రాథోడ్ ఆదేశించారు. గురువారం కొడంగల్ మండలం పర్సాపూర్ రైతువేదికలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈవోలు పావని, సుమ, అశ్విని, రాజు,పిఎసిఎస్ ఇంచార్జ్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

- **లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్**




**హయత్ నగర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద పెద్ద వ్యాపారస్తుల వరకు వివిధ పథకాల ద్వారా రుణ సదుపాయాలు అందిస్తున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలోకి పయనించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రగతి నగర్ లోని బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యం లో జరిగిన ప్రభుత్వ పథకాలు అవకాశాలు వినియోగంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని శివప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద పెద్ద వ్యాపారం చేసేవారు వరకు అదేవిధంగా వ్యాపారం చేయాలి అనే ఆలోచన ఉన్నవారికి ఆర్థికపరమైన సహకారాన్ని అందించడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యాపార రంగంలో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని వారు అన్నారు. అర్హతలను, వ్యాపారాన్ని బట్టి రుణాలను మంజూరి చేసే వివిధ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశాలు ఇస్తున్నాయని వారు తెలియజేశారు. బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ తనకు ప్రగతినగర్ తో ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఇక్కడ ప్రజల తోటి మమేకమవడంతో పాటు తన వంతుగా ప్రజానీకానికి ఉపకరించే కార్యక్రమాలు చేయాలి అనే ఉద్దేశంతో సకలవర్ణాలకు ఉపకరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. దానికి స్పందించి సహకరించిన యావత్ ప్రజానీకానికి వారు ధన్యవాదాలు తెలిపారు. వ్యాపార రంగంలో ప్రతి ఒక్కరు రాణించాలి అనే సంకల్పంతో బ్రాహ్మణ ఐక్యవేదిక వర్ణభేదం లేకుండా సమాజాభివృద్ధికి పాటుపడుతూ ముందుకు వెళుతోందని అందులో భాగంగానే ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డిఐసి అధికారి మాధవి, బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులు ఆనంద్, శిరీష, శైలజ, లక్ష్మీనారాయణ, సురేష్, పద్మలత, ఫణి, పవన్ చల్లా సుధీర్ రెడ్డి, స్వామి, సోమేశ్వర్లు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధికి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ గ్రామంలో రూ.30 లక్షల నిధులతో సీసీ రోడ్లు, రూ.5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన, ఎనికేపల్లి గ్రామంలో రూపాయి రూ. 20 లక్షల సీసీ రోడ్లు, రూ.10 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన, ఈర్లపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు రూ.5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, రూ.10 లక్షల నిధులతో హైమాక్స్ లైట్స్ శంకుస్థాపన, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో రూ.30 లక్షల నిధులతో సీసీ రోడ్లుకుశంకుస్థాపన, పామెన గ్రామంలో రూ. 30 లక్షల నిధులతో సీసీ రోడ్లు, రూ.30 లక్షల నిధులతో ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన, చేవెళ్ల పట్టణ కేంద్రంలో రూ.కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే పలు గ్రామలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నమని అన్నారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి చేవెళ్ల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఆయా గ్రామాల్లోని కాలనీల లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నట్లు గుర్తుచేశారు. గ్రామంలోని సమస్యలు తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ గారి జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగి రెడ్డి, మధుసూధన్ గుప్తా, దావల్గారి గోపాల్ రెడ్డి, మల్గారి మోహన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు, జే.లక్ష్మా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, సత్తయ్య, మల్లేష్, నరేందర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ ఫేస్2 కాలనీలో

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

- **లడ్డూ వేలంపాటలో బుషి భగవంతులు,జానమ్మ దంపతుల కైవసం..**
- **51.500 వేలకు దక్కించుకున్న గణేశుడి ప్రసాద లడ్డు**



**బోడుప్పల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 13వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేస్2 కాలనీలో సైరా యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గణేష్ మండపంలో లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. గణేశుడి ప్రసాద లడ్డూ కోసం భక్తులు పోటీ పడగా వాతావరణం ఉత్సాహంగా మారింది.తీవ్ర పోటీలో చివరికి రూ.51 .500 వేలకి లడ్డూను బుషి భగవంతులు,జానమ్మ దంపతులు దక్కించుకున్నారు. మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,దానగళ్ళ యాదగిరి చేతుల మీదుగా లడ్డును విజేత దంపతులకు అందజేశారు.అనంతరం లడ్డు విజేత కాలనీ అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని ప్రసాదాన్ని కాలనీవాసులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది దేవేందర్ నగర్ ఫేస్2 కాలనీలో గణపతి ఉత్సవాలు ఎంతో ఉత్సాహంగా జరుగుతున్నాయి. లడ్డూ వేలం ద్వారా వచ్చిన ఆదాయం కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో ఐకమత్యం, భక్తి భావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు రాపోలు ఉపేందర్,దానగళ్ల వెంకటేష్, సైరా యూత్ అసోసియేషన్ సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## కొండయ పల్లి గ్రామంలో

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**దోమ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని కొండయ పల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఈనెల 28 తారీకు నాడు ఉన్నందువలన దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు డి. వెంకటేష్ మాదిగ తెలంగాణ ఉద్యమకారుడు మల్లెపల్లి నరసింహులు , ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో చర్చించడం జరిగింది . ఈనెల 28 తారీకు రోజు దోమ మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య మరణం పార్టీకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే ఆనంద్



**మర్పల్లి సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్టీ కి అనేక సేవలు చేసిన వ్యక్తి మరణం చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం రాత్రి వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జున గిరి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య (62) అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి చందానని. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆత్మకి శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నేతలతో ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, బి. రమేష్, ఎం. రమేష్, అంజయ్య, దయాకర్, నాయక్ గౌడ్, జైపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యాదయ్య, ఆలీ ఖలీముద్దీన్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల బీమా చెక్కు అందజేత

**కొడంగల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం నాగారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ రైతు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు.కొన్ని రోజుల క్రితం పక్క గ్రామంలో అన్నారం తపాలా కార్యాలయంలో రూ.555 చెల్లించి భీమా తీసుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో రైతు పకిరప్ప మృతి చెందడంతో భీమా డబ్బులు 10 లక్షల రూపాయలు బుధవారం పకిరప్ప కుమారుడు అనిల్ కు అధికారులు ఆదచేసినట్లు పోస్ట్ మ్యాన్ తెలిపారు.కార్యక్రమములో సజ్జన కుమార్(ఐపిపిబి) పరేశ్ కార్యదర్శి,కృష్ణ,నరేష్, రమేశ్ (బిపిఎమ్) అన్నారం, పోస్ట్ మ్యాన్ రాములు , వీరేశ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఎంపీ ఈటెలకు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మెమోరాండం ఇచ్చిన బీజేపీ నాయకులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేంద్ర ని కలిసి షామీర్ పేట్ హైవే పై జరుగుతున్న ప్రమాదాలను బీజేపీ నాయకులు వివరించగా జరిగింది. ఎంపీ ఈటల రాజేందర్ ఎసిపికి ఫోన్ చేసి తొందరలో చర్యలు తీసుకోవాలని చెప్పి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలో ఈ ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని హామీఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని శివ బీజేవైఎం మేడ్చల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసి డెంట్,దేశం పవన్ గౌడ్ బిజెపి మండల్ వైస్ ప్రెసిడెంట్ మాద శ్రీకాంత్,యాష్కి ప్రవీణ్, దుర్గారావు, విష్ణు, జోయల్ కిరణ్,కార్తీక్ రెడ్డి హరి కార్తీక్, పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి కౌలు రైతు మృతి



**మోమిన్ పేట సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి కౌలు రైతు మృతి చెందిన సంఘటన మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై అరవింద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా మొమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన మ్యాథరి రాములు (58) బుధవారం తాను కౌలుకు తీసుకున్న పొలంలో వ్యవసాయ పనులు ముగించుకొని స్నానం చేయడానికి బావిలో దూకా డు. బావిలో నిండుగా నీళ్లు ముళ్లపోదలు ఉండడంతో స్నానం కోసం బావిలో దూకిన రాములు పైకి రాలేకపోయాడని, గమనించిన కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు వారిని పోగు చేయగా ఫలితం లేకుండా పోయింది. మృతురాలి భార్య యశోద ఫిర్యాదు మేరకు గజ ఈత గాళ్ళ సహాయంతో గురువారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు మర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ అరవింద్ తెలిపారు.

## ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు సమాజానికి మారగ్గదర్శకులు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల పట్టణంలోని ఈశ్వరి బ్యాంకెట్ హాల్లో చేవెళ్ల మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. బోధన వృత్తి అంటే కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదు, మంచివాడిగా, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే అసలు లక్ష్యం. మన జీవితాల్లో తల్లిదండ్రుల తర్వాత గౌరవం పొందవలసిన వారు ఉపాధ్యాయులు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి. చేవెళ్ల, మొయినాబాద్ మండలాల విద్యాధికారి పురందాస్, మల్లయ్య, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్రెడ్డి., గోనే ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, సినియర్ నాయకులు మల్గారి జనార్ధన్ రెడ్డి. మర్పల్లి కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మధుసూధన్ గుప్తా, కేసారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



## ఉపాధ్యాయులు ఆదర్శ ప్రాయులు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఉపాధ్యాయుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి



**మొయినాబాద్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు అన్ని తరాలకు ఆదర్శప్రాయులని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మండల స్థాయిలో 7మంది ఉపాధ్యాయులు, జిల్లా స్థాయిలో ఎంపికైన 9మంది ఉపాధ్యాయులకు కలిసి ఆయన సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని సూచించారు. ఉపాధ్యాయ వృత్తితో జీవితం ఆరంభించి దేశానికి అత్యున్నత పదవిని అలంకరించిన ఘన చరిత్ర డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ది అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించినప్పుడే విద్యార్థులు క్రమ శిక్షణ, విద్యాబుద్ధులు నేర్చుకోని మంచి క్రమ శిక్షణలో ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపికై ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గురుకులాల ఏర్పాటు చేసేందుకు తోల్కట్టలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. మిగతా ఉపాధ్యాయులు కూడా సన్మానం పొందేందుకు పోటీపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంపినో వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు పోచయ్య, మండల విద్యాధికారి మల్లయ్య, ఎస్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలిగిపల్లి శ్రీనివాస్ యాదవ్, గడ్డం వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, పల్లగోల్ల అశోక్ యాదవ్, అరుణ్ కుమార్ గౌడ్, సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

- మైసిగండి గ్రామ ఎల్ హెచ్ పిఎస్ నూతన కమిటీ నియామకం
- త్వరలోనే అన్ని గ్రామ,మండల కమిటీలు ఏర్పాటు చేస్తాం
- తాలూకా స్థాయిలో 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం
- ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్



**కడ్తాల్ సెప్టెంబర్11(జనంసాక్షి):** బంజారాలు పార్టీలకు అతీతంగా కలిసి ఐక్యమత్యంగా పోరాడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జరుపుల దశరథ నాయక్ అన్నారు.గురువారం కడ్తాల్ మండలంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి మైసిగండి పరిధిలోని 4,గు గ్రామపంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.మైసిగండి గ్రామ ఎల్ హెచ్ పిఎస్ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్,గానుమర్ల తండాకు అధ్యక్షుడిగా జర్పుల కిషన్ నాయక్,పెద్దవేములోని బాయి తండాకు అధ్యక్షుడిగా కొర్ర శ్రీను నాయక్,గడ్డమీది తండాకు అధ్యక్షుడిగా సభావట్ శ్రీను నాయక్ లను నియమించారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ..త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి,మండల స్థాయి కమిటీలను పూర్తిచేసిన పిదప తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని,తాలూకా స్థాయిలో 20 వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంత మందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చూపిస్తామని అన్నారు.పేదరికంలో పుట్టిన నేను కష్టపడి ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని నాపై దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నారని అన్నారు.అలాంటి వారిని వచ్చే స్థానిక ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.రాబోవు కాలంలో బహుజనవాదానిదే రాజ్యాధికారం అని ఆయన అన్నారు. బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్,శ్వేతా భూనాథ్,డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ ఉప సర్పంచ్ శారద పాండు,రమణ నాయక్,నాయకులు శ్రీను,లక్ష్మణ్ నాయక్,సోమ్లా నాయక్,భీమ్లు నాయక్,మోతిలాల్,రాజు,రాజశేఖర్,జగన్,తేజు,హరి,నాగేష్,బన్సీలాల్,రమేష్,గణేష్,సరియా,రవి,దత్తు,మల్లేష్,శ్రీకాంత్,రాజేష్,నరేష్ పాల్గొన్నారు.

## శారదా నగర్ సిసి రోడ్ల నిర్మాణంలో అవినీతిమయం

- సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి





**హయత్ నగర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లో ని శారదా నగర్ లో పేస్ 3 లో సిసి రోడ్ల నిర్మాణం లో అవకతవకలు జరిగాయని సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి ఆరోపించారు. సిసి రోడ్ల నిర్మాణంలో సరియైన లేవల్స్ చూడకుండా రోడ్డు నిర్మాణం చేయడం వలన ఇళ్ల లోకి నీరు వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం డివిజన్ కార్పొరేటర్ ని ప్రశ్నించగా వారు పొంతన లేని సమాధానం చెప్పి దాటవేసే ధోరణి చేశారని వారు అన్నారు. ఈ రోడ్డు నిర్మాణము సిపిఎం నాయకుడే చేయాలని, కాలనీ ప్రజలతో కార్పొరేటర్ వ్యాఖ్యానాలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని వారు ఆరోపించారు. ఈ ప్రాంతం లో వేసిన సీసీ రోడ్ల వలన ఇళ్లలోకి నీరు చేరి, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు అన్నారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకొని, తక్షణమే కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని ఈ కాలనీ వాసులను వరద బాధ నుండి రక్షించాలని వారు అన్నారు.

## అత్యధిక ప్రోటీన్‌తో ఆటాను విడుదల చేసిన ఐటీసీ

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** భారత దేశపు నంబర్ వన్ ప్యాకేజ్డ్ ఆటా ఆశీర్వాద్ తమ కొత్త ఆవిష్కరణ 'అత్యధిక ప్రోటీన్ తో ఆశీర్వాద్ గోధుమపిండిని ప్రకటించింది. ఈ కొత్త ఆవిష్కరణ రోజూవారీ ప్రోటీన్ ఆవశ్యకత ఎక్కువమంది విని యోగదారులకు అందుబాటులో ఉంచే లక్ష్యాన్ని కలిగి ఉందని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ ఆపరేటింగ్ ఆఫీసర్ అను రుస్తగి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శక్తి, ఉత్సాహం, పూర్తి సంక్షే మాన్ని మద్దతు చేయడంలో ప్రోటీన్ బాధ్యతతో పాటు చైతన్యం పెరుగుతుండటంతో, తమ రోజూ వారీ ప్రోటీన్ అవసరాలను నెరవేర్చడానికి భారత దేశపు వినియోగదారులు వివిధ మూలాధారా లను చురుకుగా కోరుకుంటున్నాయని అన్నారు. అయితే, నాణ్యతతో కూడిన ప్రోటీన్ ఆధారాలు వ్యయభరితంగా ఉండటం, సాంస్కృతిక ఆహారపు అలవాట్లు మొదలైన ఎన్నో సమస్యలు ఎదుర్కొం టున్నట్లు తెలిపారు. ఆశీర్వాద్ హై ప్రోటీన్ ఆటా ఇప్పటికే భారతీయుల నిత్య ఆహారంలో భాగంగా ఉన్న 'రోటీల' రూపంలో ప్రోటీన్ ఆవశ్యక తను చేర్చడానికి, నెరవేర్చడానికి ఒక సరళమైన మార్గం, మార్కెట్ నాయకునిగా, ఆశీర్వాద్ మార్కెట్ కు నిరంతరంగా కొత్త రకాలను ఆవిష్కరిస్తోందని అన్నారు. ఈ కొత్త ఆఫరింగ్ ను ఎంతో ఆలోచ నాత్మకంగా ఎంపిక చేసిన గోధుమ, 10 శాతం సోయా(పూర్తి ప్రోటీన్‌కు మూలాధారం), ఓట్స్ మిశ్రమంతో రూపొందించ బడిందన్నారు.

## ఓయు డాక్టరేట్ అందుకున్న తులసి రమణా చార్యులు



**మల్కాజిగిరి,సెప్టెంబర్11(జనంసాక్షి):** ఉస్మానియా విశ్వ విద్యాలయం ఓరియంటల్ విభాగం నుంచి మల్కాజిగిరి లోని ఆనంద్ బాగ్ నివాసముంటున్న తులసి వెంకట రమ ణా చార్యులు పిహెచ్ డి పరిశోధన పూర్తి చేసి ఓయు డాక్టరేట్ అందుకొన్నారు .వీరి పరిశోధన అంశం "మసన చెన్నప్ప" రచనలు పరిశీలన పై డా చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసి మసన చెన్నప్ప రచనలు పరిశీలన అనే సిద్ధాంత గ్రంథం ను ఉస్మానియా విశ్వవి ద్యాలయానికి సమర్పించారు, విశ్వవిద్యాలయం అధికారు లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, తులసి వెంకట రమణా చార్యులు పేరును పత్రిక ప్రకటన ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ విభాగం వారు వెల్లడి ంచారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ,నా పరిశోధనకు స్ఫూర్తి దాతలుగా నిలిచి పూర్తి కావడానికి మూల కారణమైన డీన్ డా రాజారత్నం, ప్రాచ్య భాషల విభాగం తెలుగుశాఖ పాఠ్యప్రాణాలిక సంఘం అధ్యక్షులు డా బి ప్రేమ్ కుమార్, పూర్వ డీన్ డా ఎ సిల్మానాయక్, డా చవ్వా వెంకట రెడ్డి, జగన్నాథ రావు పిహెచ్ డి లో నా ప్రవేశం నుంచి నేటివరకు మార్గ దర్శిగా నిలిచిన చంద్రశేఖర రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక సామా న్యమైన శ్రీ వైష్ణవ కుటుంబంలో పుట్టి పెరిగి తల్లిదండ్రుల ఆశీస్సులు, ఆచార్యులు, గురువుల ఆశీర్వా దం వల్లనే ఈ స్థాయికి చేరుకొన్నానని సంతోషం వ్యక్తం చేశారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**– కోట్ పల్లి ఎస్ఐ శైలజ**



**కోట్ పల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి):** రాజీ మార్గమే రాజ మార్గమని కోట్ పల్లి ఎస్ఐ శైలజ తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులలో పెండిం గ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి మరియు సత్వర న్యాయం అం దించేందుకు ఈ నెల 13న నేషనల్ లోక్ ఆదాలత్ నిర్వహిం చడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ లోక్ ఆదాత్ లో వివిధ రకాల కేసులు, ముఖ్యంగా పాత పెండింగ్ కేసులు పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడుతుం దన్నా రు. ప్రజలు తమ కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని విని యోగించవచ్చు అని తెలిపారు. ఇరు వర్గాల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చని అని తెలిపారు.

## ఉల్లాస్ పేరుతో వయోజనులకు
## సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

**కొడంగల్ ,సెప్టెంబర్11(జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మ ండల పరిధిలో టేకుల గడ్డ తండా ఆవాస పరిధిలోని ఏర్పాటుచేసిన ఉల్లాస్ కార్య క్రమంలో హెచ్ఎం గౌరారం గోపాల్ మాట్లాడుతూ ఆవాస ప్రాంతంలోని పాఠశాల విద్యావకాశం పొందని 15సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను, అక్షరా స్యులుగా చేయడానికి ప్రభుత్వం వయోజనులందరికీ ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిం దన్నారు. అక్షరాస్యత అనగా అవగాహనతో చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం, కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం వంటివి,ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్య అంశాలు తెలియజేస్తాయని అన్నారు.ఎనిమిదవ తరగతి ఆ పైన చదువుకున్న విద్యార్థులు పట్టబద్రులు, విశ్రాంత ఉద్యోగులు తదితర విద్యావంతులు సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా సామాజిక చైతన్య కార్యక్రమాలు బోధిస్తారన్నారు. స్వచ్ఛంద బోధకులు మరియు అభ్యాసకులు అనుకూలమైన సమయంలో బోధన చేస్తారు. చైతన్య కేంద్రాలుగ ప్రభుత్వ పాఠశాల లను పంచాయతీ కార్యాలయాలను కమ్యూనిటీ భవనాలలో విద్యా బోధన జరుపబ డును, ఉన్నత విద్యాసంస్థలు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు అంగన్వాడి కేంద్రాలు స్థానిక సాంస్కృతిక కేంద్రాలు లైబ్రరీల వంటివిగా ఉండనున్నాయి. ఉల్లాస్ కార్యక్ర మంలో స్వచ్ఛందంగ వాలంటరీ టీచర్ గా పాల్గొనె వారికి విద్యా క్రెడిట్లను ప్రధానం చేయాలని ఏఐసిటి, ఎన్సిటిఈ అనుబంధ సంస్థలకు యుజిసిఆదేశాలు జారీ చేయబడ్డాయి అన్నారు. ఉల్లాస్ కార్యక్రమాలు ఆఫ్ లైన్ ఆన్లైన్లో కూడా ప్రారంభించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలనధికారి శ్రీనివాస్ గ్రామ మహిళా సంఘ వివోఏ పాండు గ్రామ యువజన సంఘాల నాయకులు మహిళా మణులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రయాణికుల ప్రాంగణం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- **హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి తుంకీమెట్ల చౌరస్తా దుస్థితి**

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామం మీదుగా వెళు తుంది.నిత్యం వందలాది ప్రయాణికులు పరిగి,హైదరాబాదు, వికారాబాద్, కోడంగల్,తాండూరు వంటి ప్రాంతాలకు నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు.ప్రయాణికులు వర్షాకాలంలో తడవకుండా ఎండాకాలంలో ఎం డకు ఇబ్బందులు పడకుండా చలికాలంలో చలికి వనికి పోకుండా ఉండేం దుకు ప్రయాణికుల ప్రాంగణము లేకపోవడం శోచనీయం.మరోవైపు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు పగలు,రాత్రి తేడా లేకు ండా వెలుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.మరోవైపు ప్రతి ఆదివా రము నిర్వహించే వారాంతపు కూరగాయల సంత కోస్గి రోడ్డుకు ఇరువై పులా నిర్వహిస్తుండడంతో ఆదివారం వచ్చిందంటే చాలు ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు దృష్టి సాదించి నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతు



న్నారు.మండల పరిధిలోని మెట్లకుంట,బుర్రితాండ,బురాన్ పూర్, నాగిరెడ్డి పల్లి, దుద్యాల మండలం లగచర్ల గేటు సమీపంలో గతంలో నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.

# గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధి లోని ఆలూర్, తంగడపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలూ రు గ్రామంలో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో సిసి రోడ్డు పనులను, తంగడపల్లి గ్రామంలో రూ.9 లక్షల ఎంపీ నిధులతో అండర్ డ్రైనేజీ పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిం చేందుకు అన్ని గ్రామాలకు తారు, సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంలో



దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. బస్ డిపో కోసం ఏర్పాటు చేసేందుకు కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్య దర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, చేవెళ్ల మండల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, గౌండ్ల కృష్ణ గౌడ్, అల్లాద శ్రీనివాస్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనా రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, అశోక్, జయసింహ రెడ్డి, మల్లారెడ్డి గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**– కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు**

**హయత్ నగర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్, తెలంగాణ స్కిల్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యం లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా తెలంగాణ హబ్ ను సందర్శిం చారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు తెలిపారు. ఈ ఎడ్యుకేషనల్ టూర్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులను టెక్నాలజీ ఇన్నోవేషన్ లో జరుగుతున్నటు వంటి ఆధునిక మార్పులకు అనుగుణంగా తమను తాము ఇంప్రూవ్ చేసుకునే విధంగా ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఎంట్రపెన్యూర్షిప్ డెవలప్మెంట్ కోసం విద్యార్థులు భవిష్యత్తులో ఎలాంటి లక్ష్యాలను నిర్దేశించుకుని తమ యొక్క విద్య తోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అని వారు పేర్కొన్నారు. విద్యార్థులు టీ హబ్ లో ఉన్నటువంటి వివిధ డిపార్ట్మెంట్లను సందర్శించి వాటి యొక్క ఆవశ్యకతను తెలుసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు తమ అనుభూతిని పంచుకోవడం తో పాటు తమ నాలెడ్జ్ ఇం ప్రూవ్ చేసుకోవడానికి వాళ్ళ నైపుణ్యాలు ఏ విధంగా పెంపొందించుకోవాలని కొత్త విషయాలను తెలుసుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ డి. మక్క, డాక్టర్ విజయల క్ష్మి, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## తుర్కా కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **మేడ్చల్ జిల్లా తుర్క కాశ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ మౌలానా**



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తు ర్క కాశ కార్మికుల సమస్య లు పరి ష్కారానికి కృషి చే య్యాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డికి ఎస్కె మౌలానా నాయకుల తో కలిసి వినతి పత్రం అందజేశారు. తుర్కకాశీ లకు కార్మిక బంధు 10 లక్షల రూపాయలు 45 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి కార్మిక పెన్షన్ ఇవ్వాలని రాయి కొట్టే కార్మికునికి ప్రమాదవ శాత్తు ఏదైనా ప్రమాదం జరిగి నచో అట్టి మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారి కుటుం బా నికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ భూములలో ఉన్న గుట్టలను మా సంఘ సొసైటీకి ప్రభు త్వం ఇవ్వాలని, తురక కాశ గుడాలకు రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసు కొని అభివృద్ధి చెయ్యాలని రానున్న అసెంబ్లీ సమా వేశాలు ప్రభుత్వ ంతో మాట్లాడి పైన తెలిపిన సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయ్యాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డిని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి సానుకూలంగా స్పం దించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి తగిన పరిష్కారం చూపుతానని రానున్న అసెంబ్లీ సమా వేశాల్లో కార్మికుల గురించి మాట్లాడి పరి ష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించడం జరిగింది. పాల్గొన్నారు.